విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  శనివారం 24 ఆగస్టు 2024  పేజీలు : 4 వెల : 2.00

## ప్రధాని మోడీ కౌగిలించుకోగానే
## భావోద్వేగానికి గురైన జెలెన్స్కీ...



**మన వార్త** భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల పాటు ఉక్రెయిన్ లో పర్యటించడానికి అక్కడకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కైవ్‌లోని మార్టిరాలజిస్ట్ ఎక్స్‌పోజిషన్ వద్దకు చేరుకున్న ప్రధాని మోడీ.. వ్లోడిమిర్ జెలెన్ స్కీ కౌగిలించుకున్నాడు.ఆ సమయంలో భావోద్వేగానికి జెలెన్స్కీ లోనయ్యారు. అనంతరం రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో చనిపోయిన పిల్లలకు ప్రధాని మోడీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన వెంట తెచ్చిన చిన్న బొమ్మను ప్రధాని మోడీ పిల్లలకు గుర్తుగా అక్కడ ఉంచారు. కాగా గతంతో ప్రధాని మోడీ రష్యా ప్రెసిడెంట్‌ను కలిసి కౌగిలించుకున్నాడు. ఆ సమయంలో జెలెన్స్కి తన ట్వీట్‌లో అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

## స్థలం కోసం భర్త బతికుండగానే
## డెత్ సర్టిఫికెట్ తీసుకున్న భార్య




**మన వార్త** ప్రేమించి పెండ్లి చేసుకున్న భర్త చనిపోయాడంటూ డెత్ సర్టిఫికెట్ సృష్టించి అతని పేరుపై ఉన్న స్థలాన్ని అమ్మేసింది ఓ భార్య. కాజీపేటకు చెందిన మాలోతు వినోద్, ఇస్లావత్ లక్ష్మీ నిర్మల 2008 జనవరి 28న ప్రేమ వివాహం చేసుకుని హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. కొన్ని రోజుల తర్వాత ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో 2013 సెప్టెంబర్‌లో నిర్మల తన భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయమై వినోద్ వరంగల్‌లోని తన అడ్వకేట్ ప్రభాకర్‌ను కలిసేందుకు రాగా, అక్కడ అతను చెప్పిన విషయం విని షాక్ తిన్నాడు. కేసు విచారణ సమయంలోనే 2013 మార్చి 19న గుమ్మడివెల్లిలో తాను మరణించినట్లు నిర్మల రంగారెడ్డి జిల్లాలో డెత్ సర్టిఫికెట్ పొందినట్లు లాయర్ ద్వారా వినోద్ తెలుసుకున్నాడు. అదే ప్రాంతంలో తనకు చెందిన 150 గజాల స్థలాన్ని హరినాథ్ రెడ్డి అనే వ్యక్తికి అమ్మినట్లు గుర్తించాడు. తాను 2013 మార్చిలో చనిపోయినట్టు డెత్ సర్టిఫికెట్ సృష్టించిన నిర్మల.. ఆరు నెలల తర్వాత తనపై పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలుసుకుని ఖంగుతిన్నాడు. ఈ క్రమంలో కాజీపేట పోలీస్ స్టేషన్‌లో నిర్మలపై క్రిమినల్ కేసు పెట్టాలని నిర్ణయించారు.అయితే వీరిద్దరు చాలా కాలంగా ఈ ప్రాంతంలో లేకపోవడం.. వారు అమ్మిన ఆస్తులు, తీసుకున్న డెత్ సర్టిఫికెట్ హైదరాబాద్‌లోనే ఉండడంతో కేసు అక్కడే పెట్టాలని స్థానిక సీఐ సుధాకర్ రెడ్డి సూచించారు. అయితే, ఈ ఘటనకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడి తరఫు అడ్వకేట్ చెప్పడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు కఠిన చట్టాలు చేయండి




**మన వార్త** మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు, రేప్ కేసుల్లో సత్వర న్యాయం కోసం కఠిన చట్టాలను తేవాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతూ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ గురువారం లేఖ రాశారు.దేశవ్యాప్తంగా రోజుకు 90 అత్యాచారాలు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను తేవాలని , విచారణ 15 రోజుల్లో పూర్తవ్వాలని, బాధితులకు న్యాయం దక్కేలా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు.

## రుణమాఫీ కోసం రైతులు ధర్నాలు
## చేయాల్సిన అవసరం లేదు...




**మన వార్త** రుణమాఫీ కోసం రైతులు ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ లీడర్ల ట్రాప్ లో పడొద్దని విజ్ఞప్తి చేశారు. 'రుణమాఫీ కాని వారు అధికారులను కలవాలని చెప్పినం.. మీకు కష్టం ఎందుకు వచ్చింది.. ఆరు నెలల్లో 31 వేల కోట్లు మాఫీ చేస్తమని మాట ఇచ్చినం..18 వేల కోట్లు చెల్లించినం.. మిగతావి కూడా బ్యాంకుల్లో ఉన్నాయి. వ్యవసాయాధికారులను కలవండి. రోజుకు 18 గంటలు నేను, మంత్రులు గ్రామాల్లో తిరుగుతునే ఉన్నాం..ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రభుత్వం వినకుంటే ధర్నా చేయాలి.. మేం వింటున్నప్పుడు ధర్నా ఎందుకు.?'అని సీఎం అన్నారు.

## హీరో విజయ్ దళపతి రాజకీయ పార్టీ జెండా ఆవిష్కరణ..
## ఏనుగుల సింబల్స్‌పై బీఎస్పీ అభ్యంతరం



**మన వార్త** తమిళ సినీ పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన హీరో విజయ్ దళపతి. కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతో మంది అభిమానాన్ని సొంతం చేసుకున్న ఈ హీరో.. ఇప్పుడు ప్రత్యేక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే 'తమిళగ వెట్రి కళగం ' పేరుతో ఈ ఏడాది కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. అలాగే కొన్నిరోజులుగా నేరుగా పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు, సామాజిక సేవలలో పాల్గొంటున్నారు. మరోవైపు ఇప్పటికే అంగీకరించిన చిత్రాలను కంప్లీట్ చేసి ఆ తర్వాత పూర్తిగా రాజకీయాల్లో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమిళ స్టార్ హీరో విజయ్ దళపతి రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం జెండాను, సింబల్‌ని ఆవిష్కరించారు. పనైయూర్‌లోని పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి.. తన పార్టీకి సంబంధించిన అధికారిక పాటను కూడా విడుదల చేశారు విజయ్. పార్టీ పేరు తమిళగ వెట్రి కళగం.. తమిళుల విజయ కూటమి. జెండా నిండా మెరూన్ కలర్ అండ్ పసుపు పచ్చ.. పోరాడే తత్వానికి సింబల్‌గా రెండు ఏనుగులు, మధ్య వాగై పుష్పం. ఈ పువ్వును విజయానికి గుర్తుగా భావిస్తారు ద్రవిడులు. ఇదీ క్లుప్తంగా విజయ్ పార్టీ పతాక. జెండా వేడుక అదుర్స్ అనేలా ఉన్నా.. ఆరంభంలోనే వివాదాలు చుట్టుముట్టాయి. జెండాపై ఏనుగుల బొమ్మల్ని తొలగించాలంటోంది బీఎస్పీ.కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అస్సాం, సిక్కిం రాష్ట్రాల్లో మినహా మిగతా ఏ రాష్ట్రంలోనూ తమ పార్టీ జెండాలోని ఏనుగు సింబల్‌ని వాడకూడదంటున్నారు తమిళనాడు బీఎస్పీ అధ్యక్షుడు ఆనంద్. లేటెస్ట్‌గా ప్రకటించిన విజయ్ పార్టీ జెండాలో రెండు ఏనుగుల గుర్తుల్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారాయన. "విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం పార్టీ జెండాలో రెండు ఏనుగు బొమ్మలు ఉన్నాయి. తమ పార్టీ సింబల్‌లో ఉన్న ఏనుగు గుర్తును విజయ్ వాడుకోవడం సరికాదు. వెంటనే ఆ ఏనుగు గుర్తుల్ని తొలగించాలి. ఈ విషయాన్ని మా పార్టీ చీఫ్ మాయవతి దృష్టికి కూడా తీసుకెళ్లాం. ఇప్పటికైనా విజయ్ జెండాలోని ఏనుగు గుర్తుల్ని తీసివేయాలని ఆ పార్టీ నేతల్ని కోరాం. త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. రెండు పార్టీల మధ్య విభేదాలు రాకుండా ఉంటే మంచిది" బీఎస్పీ అధ్యక్షుడు ఆనంద్ అన్నారు.ఏనుగుల సింబల్స్‌పై బీఎస్పీ అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే.. జెండాపై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. మెరూన్ అండ్ ఎల్లో కలర్ జెండా అచ్చం స్పెయిన్ జాతీయ జెండాను పోలి ఉందని ట్రోలింగ్ చేస్తున్నారు. ప్రజాజీవితంలోకి ఎంట్రీ ఇస్తున్న విజయ్.. తమిళనాట సీరియస్ పొలిటీషియన్‌గా మారబోతున్నారు. అయితే ఆరంభంలోనే వివాదం అభిమానుల్ని కాస్త డిసప్పాయింట్ చేసింది. బీఎస్పీ అభ్యంతరాలతో విజయ్ తన పార్టీ జెండాలో మార్పులు చేర్పులు చేస్తారా లేదా చూడాలి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఏ ఎస్ ఐ లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి..



**-వీడ్కోలు సమావేశంలో ఇన్స్పెక్టర్ వరగంటి రవి.**

**జమ్మికుంట, ఆగస్టు 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్న లక్ష్మారెడ్డి సేవలు మరువ లేనివని సీఐ వరగంటి రవి అన్నారు. ఈనెల 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న లక్ష్మారెడ్డి ముందస్తు గా సెలవు పై వెళ్తుండడంతో ఆయనకు శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఏఎస్ఐ లక్ష్మారెడ్డి బాధ్యతగా తన విధులు నిర్వహిస్తూ అటు అధికారుల నుండి ఇటు ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకున్నారని మచ్చలేని అధికారిగా గుర్తింపు తెచ్చుకొని పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఇన్స్పెక్టర్ అన్నారు. లక్ష్మారెడ్డి తన శేష జీవితాన్ని ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా గడపాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుళ్లు సదయ్య, మోహన్,ప్రవళిక, యాకూబ్ హెూమ్ గార్డ్స్ అశోక్, రమేష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా కొనసాగుతున్న ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణం...



**వేములవాడ ఆగస్టు 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం చాలా వేగవంతంగా పనులు జరుగుతున్నాయని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు రేణుకింది అశోక్ మరియు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోజున భవన నిర్మాణానికి స్లాబు పోయడం జరుగుతుందని మరియు భవన నిర్మాణానికి ఆర్యవైశ్య దాతల సహకారంతో పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలియజేశారు. ఇలాగే పట్టణంలోని ఆర్యవైశ్యులు అందరూ కలిసి సంఘ భవనానికి సహకరించినట్లయితే భవన నిర్మాణం త్వరగా ఏర్పడుతుందని తెలిపారు. భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం నుండి భవన నిర్మాణం చేపట్టాలని అనుకున్నాం అది కాస్త ఇప్పుడు నెరవేరిందని తెలియజేశారు. మరియు పట్టణంలోని 9 అభ్యుదయ సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి ఎంతో మేలు అవుతుందని తెలిపారు. మరియు శుక్రవారం రోజున భవన నిర్మాణానికి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు చీకోటి శ్రీహరి మరియు గంప మారుతి, కొత్త అనిల్, సామరమణ, మోటూరి శ్రీనివాస్, నరాల శ్రీనివాస్, తనుగుల కిషన్, బచ్చు వెంకన్న, నాగారం శ్రీనివాస్, దైత సతీష్, రాచకొండ ప్రసాద్, చికోటి ముక్తేశ్వర్, కటకం శ్రీనివాస్, మోటూరి మధు, తాటికొండ పవన్ , సిద్ధంశెట్టి వేణు, కొమ్ము నటరాజ్,తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం,ఆగస్టు 23(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన చల్ల కనుకయ్య(60) శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2.00 గంటల ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చల్ల కనుకయ్య తలకు బలమైన గాయం అవడంతో రోడ్డుమీద అపస్మారక స్థితిలో పడ్డాడు.అది చూసిన పెట్రోలింగ్ పోలీసులు 108 ఫోన్ చేయడంతో వెంటనే స్పందించిన108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి,పైలెట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ.. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకోని ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి వేడుకున్నారు.

### షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని సత్యనారాయణ నాయక్

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



**భద్రాది కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 (మనవార్త ప్రతినిధి)**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలో కొచ్చిన ఏడు నెలల తర్వాత కేవలం 30 శాతం రైతులకు రుణమాఫీ చేసి మిగిలిన రైతులకు రేషన్ కార్డు. పట్టాపాస్ బుక్.కుటుంబం సభ్యుల సంఖ్య.రెండులక్షలు పై అప్పు ఉన్నవారికి రుణం మాఫీ వర్తించదు అంటూ అనేకషరతులతో ఆడలేక మద్యలోడంటూ రైతు రుణమాఫీ నుండి తప్పించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూడడం సరి కాదని బ్యాంకులో అప్పులు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని పార్టీ జిల్లా నాయకులు సుజాతనగర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ కి ప్రభుత్వం 30 వేల కోట్లు కేటాయించినట్టు చెప్పి మూడు దఫాలు కేవలం 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి అనేక షరతులతో రైతుల రుణమాఫీ నుండి దూరం చేసిందని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపచేయాలని రైతు బందు(రైతు భరోసా) వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని రెండు లక్షల పైబడిన బ్యాంకు బకాయి ఉన్న రైతుల కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు రుణమాఫీ ఫోను మిగిలిన బకాయిలు చెల్లించాలని రైతులను బ్యాంకర్లు చేసే ఒత్తిడి విరమించుకోవాలని పెట్టుబడులు లేక ఇటు రైతు భరోసా అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి రాష్ట్రమంత్రులు చిత్తశుద్ధితో రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేస్తూ రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని వారు కోరారు లేనియెడల రైతుల సమస్యపె పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను అన్ని ప్రజాసంఘాలన కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి హెచ్చరించారు వేలాది మంది రైతుల తమ రుణమాఫీ పై అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనియెడల ప్రభుత్వ కార్యాలయాల ను స్తంభింప చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి లావుడ్యా సత్యనారాయణ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు...



**సైదాపూర్ ఆగస్టు 23(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
పౌష్టికాహార లోపాన్ని అధిగమిస్తే, దృష్టిలోపం నిచారించవచ్చునని రాష్ట్రీయ బాల్ స్వస్థత కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ అనురాఘరేఖ అన్నారు. శుక్రవారం మండలంలోని సోమారం తెలంగాణ మోడల్ స్కూల్ లో కంటి పరీక్షల శిబిరాన్ని ఎర్పాటుచేశారు. ఈ సందర్భంగా 243 మంది విద్యార్థులకు కంటి సమస్యలపై స్క్రీనింగ్ నిర్వహించారు. వారిలో 21 మంది విద్యార్థులకు దగ్గర, దూరం వంటి లోపం ఉన్నట్లు గుర్తించగా, వారికి త్వరలోనే జిల్లా అందత్వ నివారణ కార్యక్రమం నిర్వాహకులు అద్దాల అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ ఆఫ్తామిక్ ఆఫీసర్ రఘోత్తమ రెడ్డి, పీ హేచ్ సీ వైద్యులు డాక్టర్ కృష్ణా కుమార్, పర్యవేక్షకుడు రమేష్, ఫార్మసిస్ట్ శ్వేత, ఏఎన్ఎంలు శారద, రాజేశ్వరి ఆశా వర్కర్లు లక్ష్మి, స్వరూప ,సప్న తదితరులు పాల్గొన్నారు .

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**తంగళ్లపల్లి, ఆగస్టు 23, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని వైదులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ సీ) ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఫార్మసీ, వ్యాక్సిన్లు, ఓపీ, కాన్పుల రిజిస్టర్, ఫ్రిడ్జ్ లో వ్యాక్సిన్ తనిఖీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. ఈరోజు ఓ.పీ ఎంత మంది వచ్చారు? పీహెచ్ సీలో ఈ నెలలో ఇప్పటిదాకా ప్రసవాలు ఎన్ని చేశారు? కుక్క కాటు, డెంగ్యూ టెస్ట్ కిట్ల పై ఆరా తీయగా, ఈ రోజు 15 మంది ఓపీ రాగా, వారిలో ఇద్దరికీ రక్త పరీక్షలు చేశామని, ఈ నెలలో 19 కాన్పుల లక్ష్యం కాగా, 10 చేశామని, అన్ని టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్ లు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి డాక్టర్ రేఖ తీసుకెళ్లారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని, ఇక్కడే అన్ని పరీక్షలు, వైద్యం అందించాలని సూచించారు. హాస్పిటల్, ఆవరణలో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి టెస్టు, మెడిసిన్ అందించాలని సూచించారు. హాస్పిటల్ కు కావాల్సిన కిట్లు, మందులు ఏమైనా అవసరం ఉంటే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇక్కడ పీహెచ్ సీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులతో నిత్యం ప్రాక్టీసు చేయించాలి.విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడం, ప్రశ్నలకు జవాబులు చెప్పేలా ప్రాక్టీసు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. తంగళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయం ఆవరణ, వంట సామాగ్రి స్టోర్ రూం, కిచెన్ పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారో చూశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఒడితెల ప్రణవ్



**కమలాపూర్ ఆగస్ట్ 23 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి లక్ష్మి అనారోగ్యం తో బాధపడుతూ హైదరాబాద్ లోనీ ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని ఇంటికి రాగ హాస్పిటల్ ఖర్చులు ఎక్కువ కావటం వల్ల స్థానిక కాంగ్రెస్ నాయకుడు వాసాల శ్రీనివాస్ కు చెప్పగా హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు ను కలిపించి హాస్పిటల్ బిల్లుల విషయం తెలుపగ అందుకు స్పందించిన ప్రణవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి అరవై వేల రూపాయలను మంజూరు చేయించి ఈ రోజు తాళ్లపల్లి లక్ష్మి కొడుకు తాళ్లపల్లి కుమారస్వామి కి అందించారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్ష పాతి అని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందని ప్రజా సంక్షేమానికి తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు ఈ సందర్భంగా కమలాపూర్ మండలానికి చెందిన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు లు పొందిన కుటుంబ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల మాజి అధ్యక్షులు డా.గుండారపు చరణ్ పటేల్ పార్టీ నాయకులు డా. మౌటం కుమారస్వామి వాసాల శ్రీనివాస్ కెత్తే రవి తదితర నాయకులు పాల్గొన్నారు

## వైద్యం కోసం హాస్పిటల్‌కి వస్తే కొత్త జబ్బులతో
## ఇంటికి వెళ్తున్న రోగులు సిపిఎం జిల్లా కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి)**
అపరిష్కృతంగా ఉన్న సర్వజన హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ పాత జబ్బు నయం చేసుకోవడానికి రోగులు హాస్పిటల్ కి వస్తే హాస్పిటల్ లో ఉన్న డ్రైనేజీ సమస్య వలన కొత్త రోగాలతో ఇంటికి వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో హాస్పిటల్లో ఉన్న సమస్యలను అధ్యయనం చేయడానికి సిపిఎం టౌన్ కమిటీ సర్వే నిర్వహించిందని ఈ సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన అన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఆయన ఆరోపించారు. హాస్పిటల్ కి వచ్చిన రోగులు ముఖ్యంగా డ్రైనేజీ లీక్ అవడం వలన డ్రైనేజీ ద్వారా వచ్చే దుర్గంధం తోటి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్లో ఈ ఎమర్జెన్సీ వార్డులో కనీసం వెంటిలేటర్లు పనిచేయడం లేదని మానిటర్లు పనిచేయడం లేదని డెంగ్యూ వ్యాధి నివారణకు అవసరమైన ప్లేట్లెట్ మిషన్ కూడా సక్రమంగా లేదని దీనివలన మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ పోస్టులు నర్సింగ్ పోస్టులు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రోజుకి ఐదు మంది రోగులు వస్తున్న హాస్పిటల్ లో కేవలం మూడు స్ట్రేచర్లు మాత్రమే ఉన్నాయని ఆయన అన్నారు. జిల్లా కేంద్ర హాస్పిటల్ పరిస్థితులే ఈ రకంగా ఉంటే మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు సీజనల్ వ్యాధుల నుండి ఏజెన్సీ ప్రజలను కాపాడాలంటే మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలంటే ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి చేయాలని హాస్పిటల్ అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు...




**వేములవాడ ఆగస్టు 23 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
శుక్రవారం రోజున వేములవాడ పట్టణం లోని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నివాసంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని శుక్రవారం అన్నారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలలో కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని వారన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ను విమర్శించడం సిగ్గుచేటు అని వారన్నారు. రైతుల కోసం ధర్నా చేస్తున్నామని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతుల కోసం నిజాయితీగా కొట్లాడడం లేదన్నారు. ఆగస్టు 31 వరకు రైతులకు ఏదైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవచ్చని సమయం ఇచ్చినప్పటికీ గడువు దాటకముందే బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్ల మీదకి ఎక్కి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడవద్దని రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ ఉంటుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పార్టీ.. రైతు సంక్షేమం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీధర్, భాషకి రవీందర్, పాత సత్యలక్ష్మి, అన్నారం శ్రీనివాస్, గూడూరు మధు, అరుణ్ తేజ చారి, సూగురి నాగభూషణం, నాగుల రవీందర్, ఆడగట్ల అనిత, కొక్కుల బాలకృష్ణ, వస్తాదు కృష్ణ, అక్కనపెల్లి నరేష్, అంబాటి చందు, సాబీర్, కోలాకాని రాజు, గుర్రం తిరుపతి, పల్లపు రాజేందర్, గోలీ తిరుపతి, పోతుగంటి వెంకన్న, చేకుర్తి రమేష్, కుమ్మరి శేఖర్ తదితరులున్నారు.

# ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు హెల్త్ చెకప్ పరీక్షలు...



**ఆగస్టు 23(మన వార్త ప్రతినిధి )**
పౌష్టికాహార లోపాన్ని అధిగమిస్తే, దృష్టిలోపం నిచారించవచ్చునని రాష్ట్రీయ బాల్ స్వస్థత కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ , సునీల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెన్న చెడు ఎస్సి హాస్టల్ లో హెల్త్ చెక్ అప్ పరీక్షల ఎర్పాటుచేశారు. ఈ సందర్భంగా 143 మంది విద్యార్థులకు హెల్త్ సమస్యలపై స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ హెల్త్ సూపర్వైజర్ గోపాల్ యాదమ్మ లక్ష్మి వెంకటేశ్వరి సత్యమ్మ వార్డెన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ సృష్టించిన సంక్షోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయటపడలేక పోతుంది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 (మన వార్తా ప్రతినిధి )**
బీఆర్ఎస్ సృష్టించిన సంక్షోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు ఈ సమావేశాలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోణంనేని సాంబశివరావు మాట్లాడుతూ చైతన్యవంతంగా పార్టీని బలోపేతం చేయడానికి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు డిసెంబర్ 25 నాటికి సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటుందని అన్నారు బి ఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించిన సంక్షోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయటపడలేక పోతుందని అన్నారు

# అంగన్వాడీ కేంద్రాల్లో త్వరలో భారీగా ఉద్యోగాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి )**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో త్వరలో భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. దాదాపు 11వేల అంగన్వాడీ పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల మంత్రి సీతక్క గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే అలాగే 15 వేల అంగన్వాడీ కేంద్రాల్లో ప్లే స్కూల్ ప్రారంభించనునట్లు ఆమె వెల్లడించారు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 3500 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వాటిల్లో కొత్తగా 15 వేలవరకు నర్సరీ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు దీనికోసం అంగన్వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధన ఇతర అంశాలపై ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు ప్లే స్కూల్ లను ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లోనే నిర్వహిస్తామని గతంలో మంత్రి సీతక్క తెలిపారు ఈ మేరకు త్వరలో నియామకాలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశం ఉంది

# ఆగస్టు 25న మెగా జాబ్ మేళా నిర్వహణ



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
50 పైగా ప్రైవేట్ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహణజిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిపదవ తరగతి నుంచి పీజీ వరకు చేసిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన ఆగస్టు 25న వేములవాడలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఫార్మా, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, సాఫ్ట్వేర్ హార్డ్వేర్ మార్కెటింగ్ ఆటోమొబైల్స్, మేనేజ్మెంట్, సెక్యూరిటీ, ఎం.ఎన్.సి లకు చెందిన 50 పైగా కంపెనీలతో వేములవాడ లోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో ఆదివారం ఆగస్టు 25న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు.మెగా జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ ,శుభ గృహ అనుభవ్ సాఫ్ట్ , వరుణ్ మోటార్స్, ఐటిసి ఫుడ్స్, రానే బ్రేక్ లైనర్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ కంపెనీ మొదలగు ప్రముఖం కంపెనీలు , విప్రో ఇన్ఫోసిస్ వంటి సాఫ్ట్వేర్ కంపెనీల అనుబంధ సంస్థలు 5 వేలకు పైగా ఉద్యోగాలను ఆఫర్ చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని పదవ తరగతి నుంచి పిజి వరకు ఉత్తీర్ణత సాధించి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థుల, విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు..



**కోనరావుపేట, ఆగస్టు 23 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కొనరావుపేట మండలంలోని మర్ధనపేట ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడి కేంద్రాన్ని, మండల కేంద్రంలోని (కే.జి.బి.వి.) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మర్రిమడ్ల లోని ఈ.ఎం.అర్.ఎస్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినిలతో ముచ్చటించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద రుచికరమైన పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, విద్యార్థులకు సకాలంలో అందజేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య కేంద్రం అమలు తీరును పరిశీలించారు. పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని, బరువు తక్కువ ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

# విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యం...



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్లపై అవగాహన కల్పించడం వలన బ్యాడ్ టచ్ సంఘటనలూ ఎదురైనప్పుడు వారు స్వేచ్ఛగా తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,పోలీస్ వారికి చెప్పగలుగుతారనే ఉద్దేశ్యంతో జిల్లాలో అన్ని పాఠశాలల్లో పోక్సో పై చైతన్యం పేరుతో విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణంలోని వెంకంపెట నందు గల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోక్సో పై చైతన్యం అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,ఫోక్సో చట్టం గురించి,పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ ల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా పోలీస్ శాఖ విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోలే తప్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నరు.జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి "పోక్సో పై చైతన్యం" పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని,తద్వారా తమ విలువైన జీవితం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# జిల్లాలో గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 23 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం ఆర్ ఎస్ ఎన్ ఏ బి 8712656392 నంబర్ కి అందించలని జిల్లా ఎస్పీ తెలిపారు.శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో గంజాయి, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని డిఎస్పీ, సి.ఐ లతో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఈ ప్రచార రథం పట్టణ పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద , విధుల వెంబడి తిరుగుతూ గంజాయి, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.జిల్లాలో విస్తృతంగా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు చేస్తూ గంజాయి సేవించే వారిని ,వారికి గంజాయి అందిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఏర్పాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు.జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం ఆర్ ఎస్ ఎన్ ఏ బి 8712656392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంజరుగుతుదని,గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం పై నంబర్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నెత్తురోడుతున్న మారపాక బ్రిడ్జి రోడ్ ను మరమత్తులు చేయండి



**వేములవాడ ఆగస్టు 23 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
బ్రిడ్జి కి ఇరు వైపుల ఉన్న గుంతల ను పూడ్చాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ వినతి పత్రం అందేశారు ఈ సందర్భంగా తను మాట్లడుతూ,మారుపాక మరియు సుద్దాల వెళ్లే రహదారి మధ్యలో మారపాక ఊరు చివరన కల్వర్టు పైన గతా కొన్ని సంవత్సరాల క్రితం 80 లక్షల వ్యయం తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు , అలగే బ్రిడ్జి కి ఇరు వైపులా రోడ్డును మట్టి తో నిర్మించడం వలన అది కొన్ని రోజులకే వర్షాలకు కృంగి గుంతలుగా ఏర్పడి వాహన దారుల ప్రమాదాలకు కారణం అవుతుంది, దీనిపై చాలాసార్లు అధికారులకు విన్నవించిన, అనేక వార్తా కథనాలు వచ్చిన ఇంతవరకు అధికారులు కావచ్చు ,నిర్మాణ కాంట్రాక్టర్ కావచ్చు పట్టించుకోకపోవడ చాలా బాధాకరం ,ఆ యొక్క గుంతల వలన వాహన దారులు యాక్సిడెంట్ కు గురి కావడం , లేదా వాహనాలు దెబ్బతినడం వంటివి జరిగి , వాహనదారులకు భారీ మొత్తంలో నష్టంకి గురి కావాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది ,ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఆ యొక్క బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డును గుంతలు లేకుండా నిర్మించి వాహన దారులు నష్ట పోకుండా చూడాలని డిమాండు చేశారు లేని పక్షంలో రెండు గ్రామాల ప్రజలతో నంది కమాన్ చౌరస్తా లో నిరసన కారణ కార్యక్రమానికి స్వీకారం చుడుతం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్ ,ప్రశాంత్ ,అరుణ్, మధు ప్రణయ్ ,కార్తీక్ ,సుధీర్ ,తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఏర్పడనున్న కేశవపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ..?





**-ఆశావాహుల ఎదురు చూపు. ..**
**శంకరపట్నం ఆగస్ట్ 23(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పాటు కానుందని విశ్వసనీయ సమాచారం.ఇంతకుముందు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో భాగంగా శంకరపట్నం మండలానికి ఒక వైస్ చైర్మన్ ఒక డైరెక్టర్ పదవి ఉండేది.ఇప్పుడు కేశవపట్నం ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కానుండడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి,వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ల పదవుల కోసం కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకుంటూ ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం తాము చేసిన కృషిని వివరిస్తూ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పదేళ్ల కాలం పాటు కష్టకాలంలో కూడా పనిచేశామని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి నామినేటెడ్ పదవులతో తమకు న్యాయం చేయాలని పార్టీ నాయకులు పార్టీ పెద్దల వద్ద తమ వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాలుగు రోజుల క్రితమే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని బెజ్జంకి, ఇల్లంతకుంట,మానకొండూర్ మండలాల్లో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ లను మరియు పాలకవర్గాన్ని నియమించి నియామక పత్రాలు అందజేశారు.కార్యకర్తలను లీడర్లుగా తయారు చేయడమే తమ లక్ష్యమని మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ ని నింపాయి. ఏదేమైనా రానున్న కొద్ది రోజుల్లోనే కేశవపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొలువు తీరనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా..



**జమ్మికుంట, ఆగస్టు 23( మన వార్త ప్రతినిధి):**
ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ చేయూత అందిస్తానని, ఆపద ఉన్నవారు సమాచారం అందిస్తే తప్పకుండా స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను శుక్రవారం రోజున అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధులు కొంతవరకు కుటుంబాలకు భరోసాగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సలు జరుగుతున్నాయని, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అదనపు బెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సేవలు అభినందనీయం



**వేములవాడ ఆగస్టు 23 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** దక్షణ కాశీగా పేరుగాంచిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యాన్నదానంతో పాటు అంత్యక్రియాల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉచిత భోజనం, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం, అభినదనియమని కొంఢ కానుకయ్య(16వ వార్డ్ కౌన్సిలర్) అన్నారు, అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి రాజేష్, ట్రస్ట్ సేవ కార్యక్రమాల గురించి వివరించగా ఇట్టి సేవ కార్యక్రమాలకు గాను తమ వంతు సాయంగా సంవత్సర అన్నదాన కార్యక్రమనికి 15116/- రూపాయలతో పాటు ఇతర సేవ కార్యక్రమాలకు గాను 5000/- రూపాయల విరాళం అందించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి రాజేష్, అన్నారు, అనంతరం అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ట్రస్ట్ సభ్యుల తరపున కొండ కనుకయ్య 16వ వార్డ్ కౌన్సిలర్కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ స్పేస్ దినోత్సవం..



**ఇల్లందకుంట ఆగస్ట్ 23 ( మన వార్త ప్రతినిధి )** శుక్రవారం రోజున ఇల్లందకుంట మండలంలో నీ టేకుర్తి ఆదర్శ పాఠశాలలో జాతీయ స్పేస్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకత విలువలను శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీ లను నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన సునీత విలియమ్స్ టీం ఉషశ్రీ , వర్ధన్ , మౌనిక , ఇందు , దీపిక, నమ్రత , అక్షయ , రాజేష్ , విద్యార్థులకు బహుమతి అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీధర్ బాబు, నిర్వాహకులు శంషుద్దీన్ భాగ్యలక్ష్మి వెంకటేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రికార్డ్ బుక్స్ పంపిణీ




**శంకరపట్నం,ఆగస్టు 23 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిన్ రెడ్డి రాంరెడ్డి ఫార్మేట్ అసైన్మెంట్ రికార్డు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గుజ్జుల జీవన్ రెడ్డి, ఉపాధ్యాయులు, మేడుదుల రాజు,పిన్ రెడ్డి సంపత్ రెడ్డి,పాల్గొన్నారు.

# పర్యాటక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్న సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి

**హనుమకొండ ఆగస్టు23(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** తెలంగాణ టూరిజం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారి వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి. రాజాకు టూరిజం ఉద్యోగులు కోరారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొనేందుకు హనుమకొండకు విచ్చేసిన డి. రాజాకు టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ఆద్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబ్బు రాజమౌళి మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని రాజాను కోరినట్లు చెప్పారు. టూరిజం కార్పొరేషన్ లో గత 23 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా తాము ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, కానీ నేటివరకు తమను క్రమబద్ధీకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తరువాత టూరిజం కార్పొరేషన్ కు 941 పోస్టులు కేటాయించారని, కాంట్రాక్టు పద్ధతిలో 170 మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం




**-సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**

**ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి )**

హన్మకొండ లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో మేడ్చల్ జిల్లా తరపున పార్టీ రిపోర్ట్ ను ప్రవేశపెడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్నీ బీజేపీ నాయకులు వక్రీకరిస్తూ కేవలం సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే వచ్చిందని ప్రచారం చేస్తున్నారని కానీ పటేల్ సైన్యం కమ్యూనిస్టులను చంపి రజాకార్ల నాయకుడు కాశిం రాజ్వి పాకిస్తాన్ పరిపోయేలా చేసి,నిజాం తెలంగాణ ప్రజలను హింసించి,బట్టలు విప్పి బతుకమ్మ ఆడించిండు అని ప్రచారం చేస్తు,ఆ నిజాం ను దేశ్ ప్రముక్కగా పదవి ఇచ్చి,పారితోషకం ఇచ్చి న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎలా తెలంగాణ ప్రజలకు న్యాయం చేసారని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి 4500 మంది కార్యకర్తల బలిదానాలు ఇచ్చి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ కె ఉందన్నారు. నేటికి తెలంగాణ పలు జిల్లాల్లో వీరులను స్మరించుకుంటారని ఈ విషయాన్ని ప్రజల్లోకి వెళ్లేలా సాయుధ పోరాట వారోత్సవాలను మరింత ఉత్సాహంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి నారాయణ,మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా,రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గార్లు పాల్గొన్నారు.

# పచ్చదనం మహానగర వైభవం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...



**హన్మకొండ ఆగస్టు23(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హనుమకొండ బాలసముద్రంలోని 30 వ డివిజన్ లో చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో 15వ ఆర్థిక సంఘం రూ. 2 కోట్ల నిధులతో అంగవైకల్య పిల్లలకు వసతి గృహం, ఆడిటోరియం పార్క్ సుందరికరణ కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అనంతరం మాట్లాడుతు. అన్యాక్రాంతుల్లో వున్నా పార్కులకు పున:వైభవమ్ తీసుకువస్తాం హైడ్రా తరహా మాదిరిగా మహానగరంలో డీసీపి స్థాయి అధికారిని నిర్మిచాబోతున్నాం. పార్కు అవారణాల్లో సంగీక కార్యకలాపాలకు చోటు లేకుండాచూడాలి. భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ, నిర్ణత సమయంలో అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నిర్మాణ చేపట్టే ప్రదేశాన్ని పరిశీలించారు. పార్క్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా చెట్లను పరిరక్షించేలా ప్రణాళికలను ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, కూడా చేర్మన్ ఇనుగుల వెంకట్రాంరెడ్డి,వేముల శ్రీనివాస్, బంక సంపత్ తదితర అధికారులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరికలు..



**జమ్మికుంట,ఆగస్టు 23(మన వార్త ప్రతినిధి):** హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామం నుండి జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బల్మూరి రాజేశ్వరరావు, గాదె వీర గోపాల్ తో పాటు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజక వర్గ ఇన్చార్జి వొడితెల ప్రణవ్ వారికి కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వావిలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి సదానందం, మాదారపు లింగారావు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా



**గంభీరావుపేట ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ అద్వార్యంలొ పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు,ఇ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ఏర్పడ్డ తర్వాత రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారు ఎన్నికలలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రియతమ రాష్ట్ర రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది దీన్ని బిఆర్ఎస్ వారు జీర్ణించుకోలేక నిన్నటి రోజు ధర్నా చేశారు ఇట్టి ధర్నాలో పాల్గొన్న వారిలో దాదాపు 80 శాతం రైతులకు రుణ విముక్తి కలిగిందా లేదా,? ఒకసారి బిఆర్ఎస్ పార్టీ వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అంటూ, %దీ=వా% వారికి సవాలు విసిరారు, టిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదు మనుగడలేదు కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసం అమాయక రైతులకు లేనిపోని మాటలు చెప్పి వారి జీవితాలతో రాజకీయం చేస్తున్నారు అంటూ ఘాటుగా వాక్యాన్నిచ్చారు, తెలంగాణ మిగులు బడ్జెట్ తో టీఆర్ఎస్ కు అప్పచెప్తే 9 సంవత్సరాలలో 7 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా చేసిన మీరు తెలంగాణ గురించి కాంగ్రెస్ చేస్తున్న ప్రజా పాలన గురించి మాట్లాడడానికి సిగ్గుందా అంటూ హమీద్ గులాబీలను ప్రశ్నించారు,గత 9 సంవత్సరాల కాలంలో ఒక లక్ష రూపాయల రైతు రుణమాఫీ కేసీఆర్ ఎందుకు చేయలేకపోయారు,? కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ గ్యారంటీల పథకాలు ప్రజలు స్వాగతిస్తున్నారు భారతదేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం ఇది దొరల పాలన కాదు ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అని హితువుపరిచారు, రాబోయే రోజుల్లో రైతులు పండించిన సన్నపు వడ్లకు 500 రూపాయల బోనస్ను ఇవ్వబోతున్నారు ఇది రైతు ప్రభుత్వం రైతును రారాజుగా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం, గత బిఆర్ఎస్ పార్టీ వారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వకపోగా ఒక బస్తా వాండ్లకు మూడు నుంచి నాలుగు కిలోలు తరుగు పేరుతో దోచుకొని రైతు పొట్ట కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అంటూ ధ్వజమెత్తారు,ఈ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు అడ్డుపడితే ఊరుకునేది లేదంటూ హమీద్ హెచ్చరించారు.

# కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా..



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటూ చేయూత అందిస్తానని, ఆపద ఉన్నవారు సమాచారం అందిస్తే తప్పకుండా స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడిదల ప్రణవ్ అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను శుక్రవారం రోజున అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధులు కొంతవరకు కుటుంబాలకు భరోసాగా ఉంటుందని..అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సలు జరుగుతున్నాయని, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అదనపు బెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి



**హన్మకొండ ఆగస్టు 23(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** మహిళలు, చిన్నారుల భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధికి చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా జోన్లవారిగా పెండింగ్ కేసులు, కేసు ప్రస్తుత స్థితిగతులు, కేసుల్లోని నిందితుల అరెస్టుకు గల జాప్యం మొదల్కైన వాటిపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగితెలుసుకున్నారు. వీటితో పాటు సమీక్షలో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసులు, ఫోక్సో, గంజాయి, సైబర్, దొంగతనాలు, రొడ్డు ప్రమాదాలు, ఎస్.సి.ఎస్టీ కేసులపై పోలీస్ కమిషనర్ సమీక్షా జరిపారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై ఉన్నతాధికారులు సైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తు క్రింది స్థాయి సిబ్బంది పనితీరు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు తదితరులు పాల్గోన్నరు.

# ప్రైవేటు పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా -ఎండి అజీజ్



**మంచిర్యాల్ ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి)** ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తానని ట్రస్ట్ మా జిల్లా అధ్యక్షుడు ఎండి అజీజ్ పేర్కొన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని సూచించారు ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలు మరియు ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన సూచించారు ఈ సందర్భంగా మంద వారి మండల ట్రస్మా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మంద వారి మండల ట్రస్ట్ మా అధ్యక్షునిగా వి శ్యాం కుమార్ గ్రేస్ లిటిల్ హాట్స్ డైరెక్టర్. ప్రధాన కార్యదర్శిగా లతా శ్రీ లతా కోచింగ్ సెంటర్. ట్రెజరర్ గా సారంగ రావులను నియమించారు ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సమ్మిరెడ్డి మరియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ పానీ మరియు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు, బేఖాతరు చేసిన కాంట్రాక్టర్..



**-చిన్నపాటి వరద ఉధృతికి అవస్థలు ఎదుర్కొంటున్న ప్రజలు..**

**-శుక్రవారం కురిసిన వర్షానికి ప్రవహిస్తున్న నక్క వాగు...**

**వేములవాడ, ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** అయ్యా ఎన్ని రోజులు ఈ హరిగోసలు అంటూ, చేతిలో మూట ముల్లె పట్టుకుని వాగు దాటుతున్న దృశ్యాలు,ఇటీవల గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు సరైన సమయంలో ట్రీట్మెంట్ అందక మృతి చెందిన విషయం అందరికీ విధితమే,ఇంకెన్నాళ్లు మా అవస్థలు,మా అవస్థలు తప్పవా అంటూ స్థానిక ప్రజల ఆక్రందన.